నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 04
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు



## విద్యుత్తు లైనుకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగించిన ట్రాన్స్కో



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావం గా విద్యుత్తు సమస్యలకు అంతరాయం కలుగుతుందని ఉద్దేశంతో విద్యుత్తు లైనుకు అడ్డుగా ఉన్న చెట్లను ట్రాన్స్కో శాఖ తొలగించింది ఈ చెట్ల వల్ల తుఫాను గాలికి పడిపోయి విద్యుత్తు తీగలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని తొలగిస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ శ్రీనివాసులు తెలిపారు ఈ చర్యల వల్ల విద్యుత్తు లైనులకు ఎలాంటి అవరోధం కలగకుండా ఉంటుందని ఆయన తెలిపారు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేందుకు వీలుగా ఉంటుందన్నారు అందుచేత ఈ సమస్యను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు

## పేదలకు సేవ చేయటమే మా లక్ష్యం



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** పేద ప్రజలకు సేవ చేయడమే తమ ముఖ్య లక్షమని జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు ఊటుకూరు మహేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు మండల పరిధిలోని నెల్లూరు గిరిజన కాలనీలో 50 గిరిజన కుటుంబాలకు వారి వారి ఇంటి వద్దకు వెళ్లి తుఫాను దృష్ట్యా వారి స్థితిగతులను తెలుసుకొని దుప్పట్లు,చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని జగనన్న సేవా సమితి పేరుతో ప్రజల సేవకై ముందుకు రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మండల ప్రాంతాలలో ప్రజలు వర్షాభావం చలితో ఇబ్బందులు పడుతున్న తరుణంలో మొదటిగా గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సేవా సమితి సభ్యులు వైసిపి నాయకులు రాజేష్, సుధ, వెంకటేష్, శీనయ్య,సోము పాల్గొన్నారు.

## సముద్రంలా మారిన నెల్లూరు నగరం.



**నెల్లూరు మేజర్ న్యూస్:** తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా నెల్లూరులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి కుండపోత వర్షం కురవడంతో నెల్లూరు నగరంలో ఏ రోడ్డు చూసినా సముద్రాన్ని తలపిస్తోంది. మోకాళ్ళ లోతు పైగా నీరు నిలిచింది. కాలువలో నీరు చేరడం వల్ల నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు జలమయం అయ్యాయి.

# ఎస్టి కాలనీలు పూరి గుడిసెల్లో ఉన్న వారిపై దృష్టి పెట్టండి...

### ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు...

### పసవాలు కానున్న గర్భిణులు ఆసుపత్రులో చేరండి...

### ఈనెల 6 వరకు జిల్లాకు తుఫాన్ హెచ్చరిక...

### తాసిల్దార్ నాగరాజు..



**సంగం. మేజర్ న్యూస్.** మండలంలోని అధికారులు తుఫానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని మండల తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ముప్పు ఉన్న అధికారులు అప్రమత్తంగాఉండాలని ఆయన సూచించారు. భారీ వర్షాలతో పాటు గాలులు విచ్చే అవకాశం ఉందని గుడిసెల్లో ఉండేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా ఆయన సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో నివాసం ఉంటున్న గిరిజనులతో టచ్ లో ఉండాలని ఆయన్ని సందర్భంగా తెలిపారు. ప్రసవాలు కానున్న గర్భిణీలుముందుగానే ఆస్పత్రుల్లో ఉండాలని ఆయన సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు ఎవరు రావద్దని,ఇళ్లలోని సురక్షితంగాఉండాలని ఆయన అన్నారు. వరద ప్రవాహాలునివాసు ఉండే ప్రాంతాలనుముందుగానే గుర్తించి అట్టువారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అన్నారు. సచివాలయ అధికారులు,వీఆర్వోలు కార్యదర్శులు, ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేశారు. మండలంలోని ముప్పు ఉన్న ప్రాంతం వీర్ల గుడిపాడుకు ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించి ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలను అప్రమత్తం చేశారు. వర్షాలు వలన ఎవరికైనా ఇబ్బంది కలిగితే వెంటనే కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా వాలంటరీలు గ్రామాల్లోని సమస్యలను వెంటనే తెలియపరచాలని ఆయన తెలిపారు. గ్రామాలలో ఏ సమస్యలు రాకుండా, లేకుండా ఉండాలని అధికారులు సూచించారు. ఈ తుఫాన్ ప్రభావం వల్ల మూడు నాలుగు ఐదు తేదీలలో ఎక్కువ ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారి అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. అన్ని శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి, గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ హరి నారాయణన్.



**అల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తూ,గాలులు వీస్తునందున సముద్ర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తుఫాన్ తీవ్రత తగ్గే వరకు సురక్షిత ప్రాంతాలకు చేరాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ సూచించారు. ఆదివారం అల్లూరు మండలం సముద్ర తీర గ్రామమైన ఇస్కపల్లి గ్రామం లో కలెక్టర్ పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. భారీ వర్షం,గాలులు వీస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతానికి, సైక్లోన్ షెల్టర్లు కు ,ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. అధికారులందరూ అందుబాటులో ఉండి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

బకింగ్ హామ్ కాలువ తీరప్రాంతం మధ్య వున్న గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అన్నారు. తీరప్రాంతంలో వున్న 9 మండలాల తహిసిల్దార్లు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో తహసిల్దార్ లు లోతట్టు ప్రాంతాలలో పరిస్థితులను గమనిస్తూ అవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, ఆర్డీవో శీన నాయక్, తాసిల్దార్, ఎంపీడీవో,ఇతర మండల ,గ్రామ స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకులు ఘన సంబరాలు



**గూడూరు, మేజర్ న్యూస్** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో భారతీయ జనతాపార్టీ విజయకేతనం ఎగరవేయడంతో గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే బిజెపి విజయాలకు నాంది పలికారన్నారు. దేశ ప్రధాని మోడీ పేద, బడుగు బలహీన రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తూ భారతీయుల గుండెల్లో నిలిచిపోయారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఆదరించి మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని చేసుకునేలా భారతీయులంతా కృషి చేయాలన్నారు. ఈ సంబరాల్లో బిజెపి గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, జిల్లా నాయకులు బైరప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, వెంకటేష్, ఆర్ఎస్ఎస్ నాయుకులు ప్రసాద్ రెడ్డి,నీలి ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.ాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

బకింగ్ హామ్ కాలువ తీరప్రాంతం మధ్య వున్న గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అన్నారు. తీరప్రాంతంలో వున్న 9 మండలాల తహిసిల్దార్లు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో తహసిల్దార్ లు లోతట్టు ప్రాంతాలలో పరిస్థితులను గమనిస్తూ అవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, ఆర్డీవో శీన నాయక్, తాసిల్దార్, ఎంపీడీవో,ఇతర మండల ,గ్రామ స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

### హ్యాపీ మ్యారీడ్ లైఫ్...

### టీడీపీ నేత ఇక్బాల్ కుమార్తె వివాహానికి

### హాజరైన మాజీ మంత్రి నారాయణ

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

### నారాయణ, అబ్దుల్ అజీజ్



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ లోని హెచ్ఎన్ఆర్ కళ్యాణమండపంలో జరిగిన టీడీపీ నేత ఇక్బాల్ కుమార్తె సుహానా వివాహానికి మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ,నూతన వధూవరులు సుహానా, సాజిద్‌లను ఆశీర్వదించి హ్యాపీ మ్యారీడ్ లైఫ్ అంటూ విష్ చేశారు. మీ దాంపత్య జీవితం,నిండు నూరేళ్ల,సంతోషంగా సాగా

### జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి

### లోక్అదాలత్ సభ్యులు .... ఎం. మాలకొండ రెడ్డి.



**వింజమూరు మేజర్ న్యూస్** డిసంబర్ తొమ్మిదిన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపినారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పిల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు.అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో డిసంబర్ 9వ తేదీన కావాలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ నిరుపేదలకు, ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపినారు.

### మూడు రాష్ట్రాల్లో భాజపా విజయంపై హర్షం.

### మోడీ పాలనతోనే దేశ సమగ్రాభివృద్ధి:దువ్వూరు శరత్ చంద్రారెడ్డి.



చిట్టమూరు మేజర్ న్యూస్ 2024కు సెమీఫైనల్ గా భావించిన ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్,ఛత్తీస్ ఘడ్ మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని మెజారిటీతో విజయం సాధించడంపై ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో లెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో మూడు చోట్ల భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి,తెలంగాణాలో గతం కంటే మెరుగైన ఫలితాలతో సత్తా చాటడం మోడీ మేనియా స్పష్టమవుతోందన్నారు. నిస్వార్థంగా, నిబద్ధత,పారదర్శకంగా పనిచేస్తే ఫలితాలుంటాయన్న ఆయన గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సమగ్రాభివృద్ధి భారతీయ జనతా పార్టీతో మోదీ నాయకత్వంలోనే సాధ్యమన్నారు.



**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన పార్టీ పీఏసీ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మంగళగిరి కార్యాలయం లో మర్యాద పుర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లాలోని పలు రాజకీయ అంశాల గురించి చర్చించారు పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరిని కూడా పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది పవన్ కళ్యాణ్ దృష్టిలో అందరూ ఉన్నారు కార్యక్రమాలు అందరూ కార్యకర్తలను కలుపుకొని చేయవలసిందిగా పిలుపునిచ్చారు జనసేన పార్టీ తెలుగుదేశం ఉమ్మడి కార్యాచరణ ను ముందుకు తీసికెళ్ళి ప్రజా ప్రభుత్వం సాధించే విధంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మొలకలపూడిలో ఒరవ కాలువ ఆక్రమణతో ఇబ్బందులు.



### ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టండి.

**చిట్టమూరు మేజర్ న్యూస్.**మొలకలపూడి చెరువుకి వెళ్లే ప్రధాన ఒరవ కాలువ ఆక్రమణకు గురి కావడంతో వరద నీరు వెళ్లేందుకు వీలు లేకుండా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ఎంపీటీసీ తుపాకుల పండమ్మ, సచివాలయ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్ లు పేర్కొన్నారు.మొలకలపూడి గ్రామంలో ఉన్న ప్రధాన ఒరవ కాలువ ఆనుకుని ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో వరద నీరు పొంగి దళితవాడ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని ఆరోపిస్తున్నారు.కాలువకు ఒకవైపు ప్రహరీ గోడ నిర్మాణంతో ఇబ్బందులు తలెత్తాయని వాపోయారు.దీనిపై గ్రామస్తులు స్థానిక ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖ అధికారికి ఫిర్యాదు చేయడంతో ఆయన పరిశీలించి వెళ్లినట్లు కూడా తెలిపారు.ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బుద్దుని బోధనలు ఆదర్శం

**వింజమూరు మేజర్ న్యూస్** గౌతమ బుద్ధుడబోధించిన సరైన ధ్యానం ద్వారా సహనము,కరుణ, శాంతి,ఆనందము అలవడుతాయని విజయవాడ సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ సుందర రామిరెడ్డి అన్నారు. వింజమూరు లోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రము నందు ఆదివారం – జరిగిన ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని బుద్ధ ధర్మం గూర్చి అద్భుతమైన ఆత్మజ్ఞానం అందించారు. అనాపానాసతి ( శ్వాస మీద ధ్యాస) ధ్యానమే సరైన ధ్యానమనీ, దీని ద్వారా సాధించలేనిది అంటూ ఏదీ లేదని, అనేక రకాల అద్భుతాలు సృష్టించవచ్చన్నారు.. ధ్యానం ద్వారా బుద్ధి వికసిస్తుంది కాబట్టి మనం కూడా ధ్యాన సాధన ఎక్కువ చేసినచో బుద్ధుల్లమవుతామనే జ్ఞానాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ సరైన ధ్యానము, సరైన దృక్పదాలు, సరైన వాక్కులు, సరైన చేష్టలు ద్వారా వారి యొక్క జన్మను అద్భుతంగా తీర్చిదిద్దుకోవచ్చని , మన జన్మను సార్థకం చేసుకోవచ్చునని వారు తెలిపారు .గౌతమ బుద్ధుడు యొక్క జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధించిన అంశాలలో అతి ముఖ్యమైనది ధ్యానము అని, ఇది శ్వాస మీద ధ్యాస ధ్యానమని ,కులము, మతము, ప్రాంతము ,వర్గము, లింగము, భాష, వేషము , ప్రాంతము, సమయము వీటికి ఎలాంటి సంబంధంలేని సాధన అని అన్నారు. ఈనెల 21 నుంచి 31 తేదీ వరకు 11 రోజులపాటు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోనిమహేశ్వర మహా పిరమిడ్ ప్రాంగణం నందు "పత్రీజీ ధ్యాన మహాయాగం" జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని ఈ కార్యక్రమానికి ప్రతిరోజు లక్ష



మంది హాజరవుతారని, అందరూ హాజరుకావాలని నెల్లూరు జిల్లా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ కోఆర్డినేటర్ జేజి నారాయణ పిలుపునిచ్చారు. శాకాహారం యొక్క ప్రాముఖ్యతను గూర్చి నినాదాలు ఇస్తూ, కరపత్రాలు పంచుతూ పిరమిడ్ నగర్ వైశ్యా బజార్ ఎర్రబెల్లి పాలెం వీధుల మీదుగా మహాకరుణ– శాకాహా ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, తిరుపతిరావు, చిన్న, కృష్ణారెడ్డి, ఆచారి, రామకృష్ణ ,మారుతి, జానకిరామరెడ్డి, విద్యుల్లత, హేమలత, రాజేశ్వరి, ఉమా, సుప్రజా, స్వరాజ్యం, పద్మ, ఇంకా 50 మంది ధ్యానులు పాల్గొన్నారు .

# ప్రజలకు అందుబాటులో ఉండండి.

**విడవలూరు మేజర్ న్యూస్.** మిచౌంగ్ తుఫాను దృష్టి క్షేత్రస్థాయి అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు మండలంలోని పలు గ్రామాలతో పాటు తీర ప్రాంత గ్రామాలు ఆదివారం పర్యటించారు అనంతరం రామచంద్రపురం లోని సముద్రపు తీరని పరిశీలించి మత్స్యకారులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అవసరమైనప్పుడు అధికారులకు సహకరించి పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్న కారణంగా బోట్లు వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకుని రక్షించుకోవాలని కోరారు అలాగే అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు ముఖ్యంగా సోమ మంగళ బుధవారాల్లో భారీ వర్షంతో పాటు గీతలు ఉంటాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు



# సురక్షిత ప్రాంతాలకు గిరిజనులు తరలింపు.

### తీర ప్రాంతంలో పర్యటించిన అధికారులు.

**ముత్తుకూరు డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా విరుచుకుపడుతూ ఉండడంతో ప్రభుత్వ అధికారులు అప్రమత్తం కావడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తీర ప్రాంతాల పరిధిలో ఉన్నటువంటి గిరిజన కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. పునరావాసం కేంద్రాలుగా ఉన్నటువంటి ఆ ప్రాంతాల్లో అధికారులు దగ్గరుండి సహాయక చర్యలు చేస్తున్నారు. ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి సోమయ్య, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, గ్రామ సచివాలయం అధికారులు గ్రామాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయా గ్రామాల సర్పంచులు భక్తాని కనకయ్య, కావలి విజయ్ కుమార్,తదితరులు నాయకులతో అధికారులు మాట్లాడారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు



జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పునరావాసం కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రజలకు తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ యంత్రాంగం కూడా గ్రామాల్లో ప్రకటిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమక్షిస్తూ ఉంది. కృష్ణపట్నం సముద్ర తీర ప్రాంతం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## మున్సిపల్ పరిధిలో పర్యటించి పరిశీలించిన ఆర్డీవో



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తుఫాన్‌ప్రభావంతో వర్షం కురుస్తుండగా పరిస్థితిని పరిశీలించేందుకు ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక ఆర్డీవో కె.మధులత పర్యటించారు. ఇప్పటికే ఓ మోస్తరు వర్షం కురుస్తుండడం, మరో రెండురోజులపాటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపద్యంలో ఆర్డీవో మధులత పట్టణంలోని మాడల్‌ఎస్‌టికాలనీ, సెయింట్ మేరీస్‌స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్‌టి కాలనీ, వెంకట్రావుపల్లి ఎస్‌టి కాలనీ తదితర ప్రాంతాల్లో పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్ళలోకి ప్రవేశించాయా అని ఆమె పరిశీలించారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలకు ఇళ్ళలోని నీరు ప్రవేశిస్తే వెంటనే అందుబాటులోని అధికారులకు సమాచారమివ్వాలని ఆమె సూచించారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండేలా అధికారులను అప్రమత్తం చేశామని, అందుబాటులో ఉంచామని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమీషనర్ బి.నాగేశ్వరరావు, మున్సిపల్ ఆర్‌ఐ సయ్యద్ ఖాసిమ్, విద్యుత్‌శాఖ ఏయి మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

## "జెట్టి"ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి మొమోరియల్‌ట్రస్ట్, ఆత్మకూరు జనవిజ్ఞానవేదికల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీషిరిడిసాయిరామ్ జూనియర్‌కాలేజి ప్రాంగణంలో ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రతిరెండు నెలలకు ఒకదపా ఈవిధంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు షుగర్, బిపి, పక్షవాతం వ్యాధులకు సంబంధించి వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేస్తుంటారు. నెల్లూరు లోని డాక్టర్ రామచంద్రారెడ్డి వైద్యశాలకు చెందిన వైద్యులు డాక్టర్ ఎం.వి.రమణయ్య వైద్యసేవలందించారు. కాగా నెల్లూరు, కావలి, ఆత్మకూరుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరాల్లో అనాదిగా సేవలందిస్తున్న విశ్రాంత అధ్యాపకులు యు.వి.కృష్ణారావు ఇటీవల మృతిచెందడంతో ఆయన చిత్రపటానికి డాక్టర్ ఎం.వి.రమణయ్య, గుడిపాడుకు చెందిన అంకయ్యలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణారావు సేవలను వారు కొనియాడి ఆయన మృతి జనవిజ్ఞానవేదికకు, వైద్యశిబిర నిర్వాహకులకు తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జి.కామయ్య, స్థానిక అపోలో క్లినికల్‌ల్యాబ్ నిర్వాహకుడు షేక్ సంధాని, జనవిజ్ఞానవేదిక నాయకుడు లక్కు కృష్ణప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయుడు మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు హెచ్.హరికృష్ణ, ఆత్మకూరు మండల జెవివి అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, ప్రధానకార్యదర్శి మురళీ, నాయకులు, ఉపాధ్యాయులు ఎం.గంగాధరం, పెంచలయ్య, జెవివి యువనాయకులు ఏటూరు ఆనంద్, అనంత్, షేక్ ఖదీర్, ఇలామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో కాంగ్రెస్‌ది ప్రజావిజయం



### ఆత్మకూరులో విజయోత్సవసంబరాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలంగాణాలో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆత్మకూరులో ఆదివారం జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు ఆధ్వర్యంలో కోలాహలంగా సంబరాలు జరుపుకున్నారు. ఏపిసిసి అధ్యక్షుడు గిడుగురుద్రరాజు ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి సూచనలతో పిసిసి ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చేవూరు శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. భాజాభజంత్రీల కోలాహలంతో అందరికీ స్వీట్లు పంచిపెట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వన్నంనాగరాజు మాట్లాడుతూ పదేళ్ళ నియంతపరిపాలనపట్ల విసిగివేసారిన ఆరాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు విజయం చేకూర్చారని, ఇది ప్రజాస్వామ్య విజయమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియంతృత్వ పాలన పదేళ్ళుగా సాగిస్తున్న కేంద్రంలోని మోడీకి కూడా రానున్న ఎన్నికల్లో దేశప్రజలు ఇదేమాదిరి గుణపాఠం చెప్పనున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న మార్పుకు తెలంగాణాలో కాంగ్రెస్ విజయం నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి అలాగే ఉంటుందని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామంటున్న కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపగలరని నాగరాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు గంగపట్ల రాంకీ, నాయకులు పసపల మస్తానయ్య, ఎస్.డి.రసూల్, ఏ.వేణు, సయ్యద బషీర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏబివిపి జాతీయమహాసభలను విజయవంతం చేయాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** డిల్లీలో ఈనెల 7నుండి10తేదీ వరకు నిర్వహించనున్న ఏబివిపి 69వ జాతీయమహాసభలకు విద్యార్థులు అధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆత్మకూరు బాగ్ ఏబివిపి కన్వీనర్ ప్రవీణ్ కోరారు. ఆదివారంత ఆత్మకూరులో ఈ జాతీయమహాసభల గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఏబివిపి ఆవిర్భవించి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమృతమహోత్సవం సందర్భంగా జాతీయమహాసభలను పెద్దఎత్తున నిర్వహించతలపెట్టామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన విద్యార్థులను, సంఘ నాయకులను ఒక్కచోటికి చేర్చే లక్ష్యంగా ఈ జాతీయమహాసభలు నిర్వమించేలా జాతీయకార్యవర్గం నిర్ణయించిందన్నారు. ఏబివిపి సంస్థాగతచరిత్ర, చేసిన ఉద్యమాలు, సాధించిన విజయాలను ఈసభల్లో నేతలు చర్చిస్తారని ప్రవీణ్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని పలు అంశాలను గురించి చర్చిస్తారని కూడా ఆయన పేర్కొన్నారు. నూతనజాతీయ విద్యావిధానం, ఏబివిపి భవిష్యత్ ప్రణాళికలు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థిసంఘాలు, విద్యారంగ సమస్యలు తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేస్తారని ప్రవీణ్ పేర్కొన్నారు. సేవ, పర్యావరణం, విద్యారంగాల్లో ఉత్తమసేవలందించిన వారికి ప్రొఫెసర్ యశ్వంతరావుకేల్కర్ యువపురస్కార అవార్డులు ఇస్తారన్నారు. డిల్లీలోని బురారి డిడిఏ గ్రౌండ్స్‌లో ఈ మహాసభలు జరుగుతాయన్నారు. ఆత్మకూరు ప్రాంతం నుండి కూడా అధికసంఖ్యలో ఏబివిపి నాయకులు, విద్యార్థులు తదితరులు ఈ మహాసభలకు తరలిరావాలని ప్రవీణ్ కోరారు. ఈకార్యక్రమంలో ఏబివిపి నగరకార్యదర్శి భరత్, నాయకులు జయంత్, ప్రశాంత్, కిషోర్, మహేష్, హరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల రెవిన్యూడివిజన్ కల - తీరని భవనాల ఆశ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రజల చిరకాలవాంఛగా ఉన్న రెవిన్యూ డివిజన్ కలనెరవేరి దశాబ్ధం దాటినా ఆకార్యాలయానికి నూతన భవనాల ఆశమాత్రం ఇంకా నెరవేరలేదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. 2013లో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ గా ఏర్పడింది. 10మండలాల ప్రజలకు రెవిన్యూ డివిజన్ చేరువైంది. అప్పట్లోనే ఆర్డీవో కార్యాలయ భవనాలకు నిధులు కూడా మంజూరుకాగా పనుల ప్రారంభంలో అంతులేని జాప్యం జరిగి ఎట్టకేలకు ఐదేళ్ళ క్రితం ప్రారంభమయ్యాయి. కానీ నిధులు విడుదల కానందున పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి ఆ భవనాల గోడలు దర్శనమిస్తున్నాయి. అనాదిగా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ కావాలి, ఇక్కడ సబ్‌కోర్టు ఏర్పాటు కావాలి అని దశాబ్దాల తరబడి ఈప్రాంత ప్రజలు కోరుకుంటుండేవారు. 2012లో ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించడంతోపాటు తనకు సన్నిహితులుగా ఉన్న అప్పటి రెవిన్యూ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డితో మాట్లాడి ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ ప్రతిపాదించి మంజూరు చేయించారు. 2013జూన్25 వ తేదీనుండి ఆత్మకూరులో రెవిన్యూ డివిజన్ సేవలు ఆరంభమయ్యాయి. ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం, వింజమూరు,కలువాయి,చేజర్ల,సంగం,సీతారామపురం,ఉదయగిరి,మర్రిపాడు మండలాలు ఈ రెవిన్యూ డివిజన్‌పరిధిగా ప్రభుత్వం నిర్ణయించింది. జల్లాల పునర్విభజనలో వింజమూరు మండలాన్ని కావలి డివిజన్‌లో చేర్చారు. ఇక్కడ రెవిన్యూడివిజన్ ఏర్పాటుతో ఈ మండలాల ప్రజలు నెల్లూరు,కావలి,గూడూరు ఆర్డీవో కార్యాలయాలకు వెళ్ళే బెడద తప్పింది. ఆర్డీవో కార్యాలయాన్ని తాత్కాలికంగా స్థానిక మండలపరిషత్ సమావేశమందిరం, పాత కార్యాలయంలో ఏర్పాటు చేయగా నేటికీ అక్కడే అరాకొరా వసతులతో కొనసాగుతోంది. ఆర్డీవో కార్యాలయం ఆత్మకూరుకు రావడంతో రెవిన్యూపరమైన అంశాలకు దూరప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే సేవలందుతున్నాయని సంబరపడుతుండగా వసతులు సక్రమంగా లేని భవనాల్లో ఇంకా కొనసాగుతుండడం విచారకరమంటున్నారు. అప్పట్లో ఆర్డీవో, తహశిల్దారు,సబ్‌ట్రెజరి కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణం కోసం 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించారు. అయితే అందులో సబ్‌ట్రెజరి శాఖ వారు మాత్రం తాము ప్రత్యేకంగా నిదులు మంజూరు చేసి ఒకే కాంప్లెక్స్‌గా కాకుండా స్వంతంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నారు.. కాగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు ఎట్టకేలకు ఐదేళ్ళక్రితం ప్రారంభించారు. కానీ కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించనందున నిర్మాణం శ్లాబ్ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇక ఆభవనాల నిర్మాణ పనులు ఇప్పట్లో పున:ప్రారంభమయ్యేలా లేవని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం పరిశీలించి నిధులు విడుదల చేసి ఈ భవనాలు పూర్తిచేయించేలా, నూతన భవనాల్లో ఆర్డీవో కార్యాలయం నిర్వహించేలా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. మరో నాలుగునెలల్లో ఎన్నికలు రానుండగా ఈలోగా మరి నిధులు మంజూరై పనులు ప్రారంభిస్తారేమో చూడాల్సి ఉంది.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ....ఎం హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**వేంకటేశ్వర పురం లోని గాంధీ గిరిజన కాలనీ లో కచ్చా ఇళ్ళల్లో,గుడిసెల్లో నివసిస్తున్న వారికోసం నగర పాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలు లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం సాయంత్రం సందర్శించారు.పునరావాస కేంద్రంలో వున్న వారికి రెండు పూటలా నాణ్యమైన భోజనం,ఉదయం అల్పాహారం,పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ను ఆదేశించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు.

## విపత్కర పరిస్థితులైన ఎదుర్కునేందుకు ఎన్ డి ఆర్ ఓ బృందం తో సిద్ధంగా తాసిల్దార్ రాజేంద్ర



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మిచౌంగ్ తుపాను తీవ్ర ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా నాయుడుపేటకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం చేరడం జరిగిందని తాసిల్దార్ రాజేంద్ర తెలియజేశారు. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలకు సంబంధించి తుఫాన్ ప్రభావంతో ఎలాంటి విపత్కర పరిస్థితులైన ఎదుర్కునేందుకు ఎన్ డి ఆర్ ఓ బృందం తో సిద్ధంగా ఉన్నమ్మన్నారు. లోటట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలియజేశారు. తాసిల్దార్ వెంట ప్రత్యేక అధికారి డాక్టర్ గోవర్ధన్ ఉన్నారు. నగర పాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలు లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం సాయంత్రం సందర్శించారు..పునరావాస కేంద్రంలో వున్న వారికి రెండు పూటలా నాణ్యమైన భోజనం,ఉదయం అల్పాహారం,పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ను ఆదేశించారు.అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు.

## ఆటోవాలాల శ్రమదానం

**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఆదివారం ఆటోవాలాలు శ్రమదానం నిర్వహించి పూడ్చారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతల వల్ల ఆటోల రాకపోకలకు తీవ్ర, ఇబ్బందులు ఉండడంతో మరమ్మత్తులకు గురవుతున్నాయన్నారు. గుంతలను బాగు చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో తామే శ్రమదానం నిర్వహించి గుంతలను పూడ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య, రామయ్య, ఆటోవాలాలు తదితరులు

# నయనానందకరం.. శివ పార్వతుల శాంతి కళ్యాణం







**-అద్భుత ఘట్టానికి వేదికైన వీఆర్సీ మైదానం..**

**-శ్రీశైల దేవస్థాన అర్చకుల ఆధ్వర్యంలో శివపార్వతుల శాంతి కళ్యాణం..**

**-తరించిన భక్తజనం..**

**ఘనంగా ముగిసిన కార్తీక మాస లక్ష దీపోత్సవాలు..**

**-వర్షాల నేపథ్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**అద్భుత ఘట్టానికి నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానం వేదికైంది. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక మాస లక్ష దీపోత్సవంలో భాగంగా ఈ రోజు సాయంత్రం శ్రీశైల దేవస్థాన అర్చకుల ఆధ్వర్యంలో శివ పార్వతుల శాంతి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ముందుగా టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్, వీపీఆర్ ఫౌడేషన్ కో-ఫౌండర్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారికి అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్తీక మాస లక్ష దీపోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నాట్యం అలరించింది. అనంతరం మంచిర్యాల అభినవశు ఖ, భాగవత భాస్కర బుర్రా భాస్కర శర్మ చేతుల మీదుగా ప్రశాంతి రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు.హాఅనంతరం బుర్రా భాస్కర శర్మగారు భక్తులనుద్దేశించి కార్తీక దీప వైభవం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అనేక జన్మల నుంచి మనం కూడగట్టుకున్న అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించే మాసమే కార్తీక మాసం. గత ఎనిమిదేళ్లుగా ఈ లక్ష దీపోత్సవం నిర్వహించడం సాధారణ విషయం కాదు. భక్తవ శంకరుడికి ఈ మాసం ఎంతో ప్రీతిపాత్రమైంది. ఎవరు కోరినా వరాలు ఇచ్చే భోళా శంకరుడు. మానవునికి ఉండాల్సిన లక్ష్యం మోక్షాన్ని పొందడమేనన్నారు. జీవితం పరమపదసోపానంతో సమానమన్నారు. శివ నామ స్మరణతోనే మోక్షం సాధ్యమని వివరించారు. సరస్వతీ దేవి అనుగ్రహంతోనే తాను ఇక్కడ ఉన్నట్లు పేర్కొన్నారు. భూమి అంతా అమ్మవారి స్వహస్తాలతో రాసిన శివ లీలలతో నిండి ఉందని, అలాంటి భూమిపై మనం నివస్తున్నామనంటే ఎంత అదృష్టవంతులమో తెలుసుకోవాలన్నారు. ఒకే విధమైన దివ్యమైన తత్వంతో ఎవరైతే ఉంటారో వారినే శివుడు ఆదరిస్తాడని, అందుకు ప్రతీకే అష్టమి నాటి చంద్రవంకను ధరిస్తాడని ఆయన తెలిపారు. అందరికీ ఆ పరమేశ్వరుడి ఆశీసులు అందాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీశైల దేవస్థాన అర్చకులు, శ్రీశైల ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శివపార్వతుల శాంతి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. వీఆర్సీ మైదానం శివ నామ స్మరణతో మార్మోగిపోయింది. శివ పార్వతుల కల్యాణ చూసిన భక్తులు తరించిపోయారు. తుపాను కారణంగా వర్షం పడుతున్న తరుణంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా పగోడాలు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందించారు.

# మిచాంగ్ తుఫాన్ తో విలవిల








**చెరువులను తలపించిన నెల్లూరు రాహదారులు**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు**

**పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు**

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**మిచాంగ్ తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కుండపోత కురుస్తుండడంతో నెల్లూరు నగరంలోని ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు మొత్తం ప్రధాన రహదారులపై ప్రవహించింది స్థానిక ఆత్మకూరు బస్టాండ్, రామ్మూర్తి నగర్ , మాగుంట లేఔట్ అండర్ బ్రిడ్జిల వద్ద భారీ స్థాయిలో నీరు నిలిచిపోయింది. దీంతో ఈ మార్గాల్లో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని శివారు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి దీంతో అక్క నివసించే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరు వ్యాపారులు సాధారణ ప్రజల జనజీవనం అస్తవ్యస్తమైంది. స్థానిక. జనార్దన్ రెడ్డి కాలనీ తో పాటు పలు ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం తుఫాను ఉన్నరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు లైన్లో తెగిపడ్డాయి. పలు ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు గాలులకు పడిపోవడంతో పాటు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మిచాంగ్ తుఫాను ప్రభావంతో జిల్లా ప్రజలు విలవిల లాడిపోతున్నారు

# బట్టి విడత కాలనీ గిరిజనులకు అండగా సిపిఎం బృందం.





**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఆదివారం నాయుడుపేట మండలం బట్టి విడత గిరిజన కాలనీలో తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న కాలనీని సిపిఎం బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ముకుంద , ఐద్వా నాయకులు చంద్రకళ అక్కడికి వెళ్లి పరిశీలించారు. వెంటనే నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేయగా వెంటనే స్పందించి అక్కడ జెసిబి తో కాలవ లోడడంతో నీళ్ళని తరలిపోయాయని తెలిపారు. తాత్కాలికంగా ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా వారు. గిరిజన ఇళ్లలోకి నీళ్లు జొరబడి బయటకి రావాలన్న కష్టతరంగా మారిందని, తెలియజేశారు. తినడానికి తిండి తాగడానికి నీరు లేక నానా ఇబ్బందులకు గురవుతున్న గిరిజనులను ఆదుకోవాలని అన్నారు. గతంలో నీరు పారుదల ఉన్న ప్లేసులో కొంత మంది పెట్టుబడుదారులు అక్కడ ప్లాట్లు వేయడానికి హైట్ చేయడంతో వచ్చిన వర్షపు నీరంతా గిరిజన కాలనీ పై ప్రవాహం వస్తుందని అన్నారు. ఈరోజు కురిసిన వర్షానికే ఈ విధంగా ఉంటే ఇంకా నాలుగు రోజులు తుఫాన్ కి గిరిజన కాలనీ అంతా మునిగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇంకమీదటైనా గిరిజన కాలనీపై ప్రవాహం రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో పోరాటాలు చేపడతామని వారు అన్నారు.

## ఈదురు గాలులకు విద్యుత్ తీగలపై పడ్డ ఇనుప రేకు తడలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

### భారీ వర్షంలోనూ విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టిన విద్యుత్ సిబ్బంది.

**తడ మేజర్ న్యూస్:**బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను ప్రభావంతో తడకండ్రిగ బజారు కూడలిలో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు ఇనుప రేకు విద్యుత్ తీగలపై పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపడి పోవడంతో విద్యుత్ సరఫరా దాదాపు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది . దీంతో విద్యుత్ పునరుద్ధరణకు తడలోని విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా కోసం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక జోరు వర్షంలోనూ తడ సబ్టేషన్ పరిధిలోని విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు . దీంతో స్థానికులు భారీ వర్షంలోనూ విద్యుత్ తీగలపై నున్న రేకులు తొలగించి తెగిపోయిన విద్యుత్ తీగను సరి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం పై స్థానికులు విద్యుత్ అధికారులను అభినందించారు



# తుఫాన్ పై అప్రమత్తత అవసరం



### -జాయింట్ కలెక్టర్ బాలాజీ

**కోట మేజర్ న్యూస్** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ బాలాజీ సూచించారు. ఈయన ఆదివారం కోట మండలంలో పర్యటించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మి చాంగు తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వస్తున్న హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గోవిందపల్లి పాలెం నందు సముద్రపు ఒడ్డున ఉన్న లంగరు వేయు ప్రాంతమును పరిశీలించి సముద్రపు ఆటుపోటులను గమనించారు. గర్భిణీలు మరియు రోగులుకు ఎటువంటి ఆపద కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు. గ్రామంలో మత్స్యకారులను తుఫాన్ షెల్టర్ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి తగు సూచనలు చేశారు.తుఫాను ప్రభావం తగ్గేవరకు సముద్రం వద్దకు ఎవరూ వెళ్లకుండా రహదారులను మూసివేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికిఅన్నిసౌకర్యాలుకల్పించాలన్నారు.పోలీసులంతా అప్రమత్తంగా ఉండాలని సిఐ హరికృష్ణ,ఎస్సై పుల్లారావును ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ బాలాజీ వెంట ఆర్డిఓ కిరణ్ కుమార్, తాసిల్దార్ పద్మావతి ,ఎంపీడీవో భవాని, సీఐ హరికృష్ణ,ఎస్ఐ పుల్లారావు ,జిల్లా ఫిషరీస్ అధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.

## దక్కిలి లో 5.16 సెంటీమీటర్ల వర్షం



**దక్కిలి మేజర్ న్యూస్..**మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దక్కిలి మండలంలో గత రెండు రోజులుగా 5.16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు శనివారం 36.4మిల్లీమీటర్లు, ఆదివారం 15.2 మిల్లీమీటర్లు వర్షం కురిసినట్లు మండల గణాంక అధికారి ఎన్ వెంకటయ్య తెలిపారు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన ఇప్పుడిప్పుడే చెరువులు, వాగులు వంకలు జలకలను సంతరించుకుంటున్నాయి, ఏది ఏమైనా ఈ తుఫానుకు చెరువులు పూర్తిస్థాయిలో నిండతాయిన్న ఆశతో రైతంగం ఎదురుచూస్తున్నారు. మరొకవైపు నిరంతరం అప్రమత్తతో స్థానిక అధికారులు తుఫాన్ కంట్రోల్ రూమ్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు, దక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు (2) తుఫాన్ ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు, స్థానిక మార్ల గుంట గిరిజన కాలనీలో పర్యటించి తుఫాన్ కు జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు.

### వాకాడు బ్యారేజ్ ని పరిశీలించిన గూడూరు ఆర్డీవో





**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు స్వర్ణముఖి బ్యారేజి నీ ఆదివారం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలసి గూడూరు ఆర్డీవో ఎం కిరణ్ కుమార్ పరిశీలించారు. బ్యారేజి నందు గల నీటిమట్టం ను పరిశీలించి అందులో గల 34 గెట్లలో 4 గెట్లుకు థ్రెడ్ లు తెగిపోయి ఉన్నవని, 3 గేట్లు పూర్తిగా ఉపయోగంలో లేవని గుర్తించారు.సదరు విషయమై 7 గేట్లు పై సవివరమైన నివేదికను జిల్లా కలెక్టరు వారికి సమర్పిస్తామని తెలిపినారు. ఆర్డీవో తో పాటు వాకాడు తాసిల్దారు నరసింహారావు వాకాడు ఎంపీడీవో తోట గోపీనాథ్ బ్యారేజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

### కోడిపందాల స్థావరాలు పై దాడులు

**కొండాపురం మేజర్ న్యూస్** మండలంలోని తూర్పు ఎర్రబెల్లి గ్రామంలో ఆదివారం కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఖాజావలి దాడులు నిర్వహించి రెండు కోళ్లను నలుగురు పందెపు రాయల ను వారి వద్ద నుండి 2100 రూపాయలనుస్వాధీన పరుచుకున్నారు మీరు పై కేసు నమోదు చేసి కోర్టుహాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు

# తుఫాన్ ప్రభావంతో నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

**అధికారులను ఆదేశించిన నియోజకవర్గ**

**ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి**

**తుఫాను నేపథ్యంలో ప్రతి అధికారి**

**ప్రజలకి అందుబాటు లో ఉండాలి**

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గం లోని తన కార్యాలయంలో 8 మండలం లోని తహశీల్దార్, ఎండిఓ, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మండల కేంద్రం లలో ఉండి తమ తమ సిబ్బంది ద్వారా తుఫాను ప్రభావం తగ్గే వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నియోజకవర్గం ప్రజల కి అందుబాటు లో ఉండాలి అని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో నాకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావం పై నిరంతరం పర్యవేక్షణ ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తన దృష్టికి తెస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుంటానని తద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు . మీరు మీ బాధ్యత గా పని చేయండి. నియోజకవర్గం ప్రజల ఎ ఒక్కరికి ఎటువంటి నష్టం వాటిల్లకూడదు అని స్పష్టం చేశారు.

## తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సన్నద్ధం గా ఉన్నాం





**ముంపు ప్రాంతాలను పరిశీలించిన**

**జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి**

**తడ మేజర్ న్యూస్** ఈనెల 6 వరకు జిల్లాకు పొంచి ఉన్న మీచాంగ్ తుఫాను ను ఎదుర్కొనేందుకు తడ మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉన్నామని తడ మండల సైక్లోన్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు తడ తాసిల్దార్ జయ జయ రావు నేతృత్వంలోని అధికార బృందం తడ మండలంలోని ముంపు ప్రదేశాలను ఆదివారం పరిశీలించారు . ప్రకృతి విపత్తుల సమయంలో ముప్పు ఉన్నాలేకున్నా అప్రమత్తంగా ఉండటమే అధికారుల ప్రధాన కర్తవ్యం అని తెలియచేయుచు వర్షపు నీటి ముంపు ఉన్న పాములు కాల్వ చెక్ డ్యామ్ తడ కండ్రిగ ఎస్టీ కాలనీ జాలర్ల కుప్పాలు తదితర ప్రాంతాలను అధికారులు పర్యటించారు. ముంపు ప్రాంతాలలో వర్షపు నీటి పారుదల కొరకు అడ్డులను తొలగించుటకు అధికారులందరూ సమాయత్తంగా ఉన్నామని తడ మండలంలోని అన్ని మునగ ప్రాంతాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో చేర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు తడ కండ్రిగ ఎస్టీ కాలనీ వాసులను రిలీఫ్ సెంటరు కు తరలించేందుకు గిరిజనులతో చర్చించారు వీరి వెంట తాసిల్దార్ జయ జయ రావు తోపాటు ఎంపీడీవో ఆమోస్ బాబు ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రమేష్ ,హౌసింగ్ ఇంజనీర్ సత్యనారాయణ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు

# మహిమలూరులో నిర్లక్ష్యభవనం



**-నిధులు వృధా**

**-స్థల దాతల వృధ**

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు మండలం మహిమలూరులో 18సంవత్సరాలుగా ఓ అర్ధాంతర నిర్మాణ భవనం అధికారుల,ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తోంది. శ్లాబ్ వరకు నిర్మాణం జరిగిన ఈ భవనం వృధాగా ఉండగా భవననిర్మాణానికి స్థలం విరాళంగా సమకూర్చిన దాతలు వ్యధ చెందుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు చూస్తుంటే ప్రభుత్వ నిధులకు జవాబుదారీతనం లేదనేందుకు సాక్ష్యాలుగా ఉన్నాయి. మహిమలూరులో పొదుపుమహిళల సౌకర్యార్ధం అప్పటి డిఆర్డిఏ అధికారులు ఒక డ్వాక్రా భవననిర్మాణం కోసం 1.5లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈభవనం నిర్మిస్తే మహిళలు ఏదేని సమావేశాలు జరుపుకోవాలన్నా, అధికారులతో సమీక్షలు నిర్వహించాలన్నా సౌకర్యవంతంగా ఉంటుందని భావించిన ఆగ్రామానికి చెందిన తోట వెంకటశేషయ్య, చంద్రశేఖర్, సుధాకర్, బాబులు తమ తండ్రి దివంగత తోట నాగయ్య జ్ఞాపకార్ధంగా 20అంకణాల స్థలం కేటాయించారు. భవననిర్మాణం ప్రారంభించి శ్లాబ్లెవల్కు పొదుపు మహిళల ఆధ్వర్యంలో పూర్తయింది. అనంతరం నిధుల కొరతతో నిర్మాణం నిలిచిపోయింది. ఇక అంతే నాటినుండి ఎంతగా అరిచిగీపెట్టినా ఈ భవనానికి మోక్షం లభించడం లేదు. చుట్టూరా కంపచెట్లు పెరిగి పోగా తాత్కాలికంగా ఇరుగుపొరుగువారు తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈభవననిర్మాణం పూర్తిచేసేందుకు నిధులు కేటాయించి వినియోగంలోకి తేవాలని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. గ్రామంలోకి అడుగుపెట్టగానే దర్శనమిచ్చే ఈ భవనం గురించి ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఆత్మకూరు ప్రాంతంలో ఇలాంటి భవనాలు అక్కడక్కడా దర్శనమిస్తుంటాయి. సాతానుపల్లి సమీపంలో ఒక పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మించగా రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగానే ఉన్నాయి. పట్టణంలో ఏసిఎస్ఆర్కాలనీ ప్రాంతంలో ఒక కమ్యునిటిహాల్ అలాగే ఉండగా ఇటీవల సచివాలయానికి తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండా భవనం నిర్మించగా ఎలాంటి వినియోగం లేకుండానే శిధిలమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహిమలూరు డ్వాక్రా భవనానికి మోక్షం కల్గించాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జెసి పర్యటన



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలో మిచంగ్ తుఫాన్ కారణంగా నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాలు వలన గూడూర్ డివిజను నందు గల లోతట్టు ప్రాంతాలను ఆదివారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ పర్యటించారు గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కిరణ్ కుమార్ డివిజన్ మండల స్థాయి అధికారులతో కలిసి వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం నుండి గంగన్న పాలెం గ్రామానికి వెళ్లే దారి మార్గమును ఉన్న స్వర్ణముఖి నది పై గల బ్రిడ్జి ని పరిశీలించారు, వర్షము పెరిగిన కొలది నీటి ప్రవాహం పెరిగితే బ్రిడ్జి పై నీరు అధికమైనప్పుడు గ్రామస్తులు ఎవరు బ్రిడ్జిని దాటకుండా రెండు వైపులా కంప చెట్లను వేసి పోలీస్ మరియు రెవెన్యూ శాఖ వారు అప్రమత్తముగా ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం , ప్రమాదములు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ఆర్ అండ్ బి అధికారులకు పోలీస్ మరియు రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు.

## మిచౌంగ్ తుఫాన్తో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఎడతెరపలేని వర్షం కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని అక్కగారిపేట గ్రామ శివారులో ఆయన పర్యటించారు.మిచౌంగ్ తుఫాన్ వల్ల మండలంలోని ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్ళరాదని వారు పిలుపునిచ్చారు.మిచౌంగ్ తుఫాన్ వల్ల భారీగా వర్షాలు కురుస్తున్నాయని రైతులు రాబోయే మూడు రోజుల్లో ఎవరు వరి నారు కానీ వెయద్దని వారు తెలిపారు. ఈ తుఫాన్ వల్ల పిల్లలు జాగ్రత్తగా ఉండాలని మండలంలోని తుఫాన్ వల్ల ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, తహసీల్దార్ రామయ్య,సర్కిల్ ఇన్స్పెక్టర్ వైవీ సోమయ్య, ఎస్సై కె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఆకాశం

## మేఘావృతం -వర్షం స్వల్పం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపద్యంలో ఆత్మకూరులో ఆదివారం పగలంతా ఆకాశం తీవ్రంగా మేఘావృతమై చలిగాలు వీయగా వర్షం మాత్రం స్వల్పంగానే కురిసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపద్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ అన్ని .జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వర్షం అధికంగా కురవాలని రైతులు కోరుకుంటున్నారు. ఆదివారం ఆత్మకూరు డివిజన్లో వర్షపాతం 90.4మి.మీలుగా నమోదైంది. సీతారామపురం మండలంలో 2.8మి.మీ, ఉదయగిరి మండలంలో 5.2మి.మీ, మర్రిపాడు మండలంలో 1.2మి.మీ, ఆత్మకూరు మండలంలో 16.4మి.మీ, ఏఎస్పేట మండలంలో 7.2మి.మీ, సంగం మండలంలో 11.6 మి.మీ, చేజర్ల మండలంలో 15.2మి.మీ, అనంతసాగరం మండలంలో 10మి.మీ, కలువాయి మండలంలో 20.8మి.మీల వర్షపాతం నమోదైంది.

# మాకు అన్నీ చేసింది మీరే.. మా మనస్సు గెలిచింది మీరే





**సేవకు నిదర్శనం ఆయనే**

**సేవాజ్యోతి వాసులకు ఆపన్న హస్తం ఆయనే**

**దండాలయ్య మీకు...చల్లగా ఉండాలయ్య మీరు**

**భారీ తుఫానులోనూ ఆగని సేవా**

**గుణం -అది ఆయన నైజం**

**2024లో మా ఓట్లు అన్ని మీకేనయ్యా**

**ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి దాతృత్వ సుగుణానికి రెండు చేతులతో నమస్కరించిన సేవా జ్యోతి కాలనీ వాసులు**

**జోరువాన, హోరుగాలిలో ప్రజల క్షేమ సమాచారం**

**గ్రామాల బాట పట్టిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**ఆమంచర్ల పంచాయతీలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విస్తృత పర్యటన**

**సేవా జ్యోతి కాలనీ, మట్టెంపాడు, అప్పయ్యకండ్రిగ గ్రామాల్లో ప్రజలతో మమేకమైన**

**ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** భారీ తుఫాను హెచ్చరికలు ఓవైపు, భారీ వర్షం మరోవైపు, హోరు ఈదురు గాలులు మరోవైపు ఇటువంటి కష్టతరమైన పరిస్థితుల్లో సహజంగా ఇంటి నుండి బయటకు రావడమే కష్టం. అయితే భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారు..ఆయా ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాయో అనే మంచి ధోరణితో ఆలోచించి ప్రజలతో మమేకమై మీరు ఎలా ఉన్నారు..? ఏ ఇబ్బందులు ఉన్నాయి..? ఏ సమస్యలు ఉన్నాయి..? మీకు ఏం కావాలి...? అంటూ ఆప్యాయంగా అభిమానంతో పలకరించిన గొప్ప మనసున్న నేత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజల ప్రతినిధిగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వారి మధ్యకు వచ్చి మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చిన గొప్ప నాయకులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి. తమ ప్రతినిధిగా ఓవైపు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ తమ తమ గ్రామాల సమస్యలను తెలుసుకునేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల పంచాయతీలో సేవాజ్యోతి కాలనీ, మట్టెంపాడు, అప్పయ్య కండ్రిగ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ముందుకు వచ్చి తెలపాలని, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. కనుపూరు కెనాల్ నుండి రైతులకు నీరు విడుదల చేసే కార్యక్రమాన్ని కూడా సోమవారం ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఆమంచర్ల గ్రామపంచాయతీలో గతంలో తాను ఇంచార్జీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నేటికీ కనబడుతున్నాయని ఎంపీ ఆదాల తెలిపారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ కూడా జరగలేదని ఎంపీ ఆదాల చెప్పారు. తాను రూరల్ ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టిన నాలుగైదు నెలల్లోనే దాదాపు 25 కోట్ల రూపాయలు నెల్లూరు రూరల్ మండలానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సేవ జ్యోతి కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు, వాటర్ ప్లాంట్ నిర్మాణం, రోడ్డు నిర్మాణం, స్మశాన వాటిక ప్రహరీ గోడ, ఇళ్లపట్టాలను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానికులకు హామీ ఇచ్చారు. మట్టెంపాడు గ్రామంలో రోడ్లు ఏర్పాటు, వాటర్ ట్యాంక్ నిర్మాణం, పెండింగ్ లో ఉన్న పట్టాలు తదితర పనులను ఆలస్యం చేయకుండా త్వరితిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అప్పయ్యకండ్రిగ గ్రామంలో స్థానికుల ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న పట్టాల అంశాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని, ఏమాత్రం చిన్న పొరపాటు చేసినా కూడా ఐదేళ్లపాటు మళ్లీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంపీ ఆదాల సూచించారు. గడచిన నాలుగున్నర ఏళ్ల సమయానికి తాను ఇంచార్జీగా బాధ్యతలు చేపట్టిన ఈ ఐదు ఆరు నెలల కాలాన్ని ఒక్కసారి ప్రజలు గమనించాలని కోరారు. రానున్న ఐదేళ్ల కాలంలో ప్రశాంత వాతావరణంలో మంచి పరిపాలన అందిస్తానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. రానున్న మూడు నాలుగు నెలల కాలంలో మిగిలిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల తెలిపారు. గతంలో ఏ పని కావాలన్నా కూడా తాసిల్దారు, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ అనేకసార్లు తిరిగినా కూడా పనులు జరిగేవి కావని అయితే నేడు అందుకు భిన్నంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు మన ఇళ్ల వద్దకే వస్తున్నాయని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న యంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు రూరల్ ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, రూరల్ మండలం జెసిఎస్ కన్వీనర్ చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గేనేడి వెంకటేశ్వర్ల నాయుడు, సురేందర్ రెడ్డి, రత్నయ్య, మస్తానయ్య, నారయ్య తదితరులతోపాటు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నాయకులు కొండేటి శివారెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రాలోనూ అధికారం తథ్యం







**- ఉదయగిరిలో అంబరానంటిన సంబరాలు**

**అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా**

**- కాంగ్రెస్ పార్టీ నేత సోము అనిల్ కుమార్ రెడ్డి**

**ఉదయగిరి మేజర్ న్యూస్.** అధిష్టానం ఆదేశిస్తే రానున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆదివారం నాయకులతో కలిసి స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇందిరాగాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు పేద ప్రజల పక్షపాతిగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో నేటికీ ఆదరణ తగ్గలేదన్నారు. అనేక రాజకీయ పార్టీల నాయకులకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర ఫలితం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసిందన్నారు. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ వాదులు, అభిమానులు ఏకమై రాబోయే రోజుల్లో కేంద్రం, ఆంధ్రాల్లో కాంగ్రెస్ పార్టీని విజయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.